
ఆగ్నియా బర్తో

ఒట్టిబుడవ ఎలుగుబిడ్డ





ఆగ్నియా బర్తో

చెడ్డభడువ ఎలుగుబిడ్డ

చిత్రాలు: వి. సుతేయెవ్
అనువాదం: ఆర్వియార్



"రాదుగ" ప్రచురణాలయం
మాస్కో
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్





భల్లూకమ్మకు వుండెను కొడుకు
అబ్బా, చెప్పకు, అల్లరి దుడుకు
అచ్చుముచ్చు ఆ తల్లి పోలికే
ఆమూలాగ్రం బుల్లి భల్లమే

ఎండకి తాళక తల్లి చేరును
చెట్టు మొదట్లో నీడ వారను
బుల్లి భల్లమూ జారును టక్కున
తోసుకు తోసుకు తల్లి పక్కన.

గంతులు వేస్తూ గొప్పగవాడు
దాటగ బోవును మొక్క మోడు
''పాపడు వీడని'' తల్లి మూలుగు
అడివిన లేడటు వంటి యెలుగు

భల్లూకమ్మ ముద్దుల పట్టి
తేనె తుట్టెను చేతను బట్టి
శుభ్రం గిభ్రం చూడకుండగా
తేనెను మూతితో నాకు చుండగా

''ఛీ, ఛీ, యేమిది పాడు బిడ్డగా''
అంటూ తిట్టెను తల్లి చెడ్డగా.
''తప్పు తప్పు యిటు వాపిరి గొట్టుగ
నాకకూడద''ని గడ్డి పెట్టెగ.






తల్లి మాటల ఖాతరిలేక
ఆదర బాదర మెక్కగబోగ
పొలక మారెను, దగ్గువచ్చెను
''ఆక్, ఆక్''మని కక్క జొచ్చెను.

ముక్కూ మొహమూ వొకటే జిడ్డు
చర్మం బొచ్చూ వోడెను మడ్డి
రోజంతా ఆ తల్లికి చాలదు
బిడ్డను కడగను తుడవను అలవదు.

ఊసులాడుకొన తండ్రీ తల్లీ
ఒకింత కూర్చోగానే మళ్లీ
కూయును వాడు అల్లరి కూతలు —
పెద్దల ముందు తప్పు చేతలు



ఇంటికి వొచ్చి వొక నాడేమో
మంచం యెక్కి పడుకునె చూడు!
వృద్ధ భల్లములు చెంతనుండగా
మంచీ చెడ్డా చూడకుండగా!

రోజంతానూ మొన్నకి మొన్న
జులాయిలాగా తిరిగెను, హన్న!
వొళ్ళంతానూ యేమా మరకలు?
ఆటలో అంటిన గడ్డి పరకలు!

సిగ్గూ శరమూ వొదిలి చెప్పెను
"ఆడితి పాడితి వేడుకగా"నని.
"తుంటరి వాడని తల్లి బాధపడు
నిద్దర పట్టదు వాడి యేడ్పునకు.

మతిపోగొట్టును వాడి కుచేష్టలు
అయ్యో వాణ్ణి భరించుట కష్టం
భల్లూకత్తను చూడగ వెడితే
అక్కడనూ యీ మాదిరి నడతే.



కరిచెను ఆమె కాలిమడమలను
కిందికి తోసెను ఆమె బిడ్డలను
అనుభవించవలె చేసిన గారం
అని – తల్లి యేడ్చెనా మొత్తం వారం
"అయ్యో బిడ్డడు అదుపు తప్పెను
యేమి చేయవలె నేను యిప్పుడు?"

పెనిమిటి దగ్గరికెళ్లి ఆమె
తెలిసున్నట్టు అతనికేమొ
"దిన దినానికీ పాడగు చుండెను
యేమి చేయవలె సలహాయిండ"నె.

"నేరదు వొప్పూ తప్పూ వీడు
దోచగ చూచును పిట్టల గూడు
వెక్కిరింతగా మొహాన్ని పెట్టు
వీధిలో పిల్లల నందర కొట్టు."





కోపము వచ్చెను ఆ ఎలుగయ్యకు
“నా కడ యిట్టి ప్రసంగం చెయ్యకు
బిడ్డడు చెడితే తప్పది నాదా?
సరిగా పెంచని తల్లివి నీదా?

జులాయి వెధవ తెస్తే్తంటూ
తల్లిగ నీదే బాధ్యత అంటూ”
అంతలోనె ఆ రాలుడుగాయీ
తండ్రిమీదకే యెత్తెను చేయీ
అయ్యో! అయ్యో! యెంత దురంతం
తండ్రిమీదనా కొడుక్కు పంతం?

కస్సున లేచెను ఆ ఎలుగయ్య
కొడుకును కొట్టగ యెత్తెను కొయ్య
పాపం కడుపున పుట్టిన కొడుకు
రగిలించెను ఆ తండ్రికి ఉడుకు.

భల్లూకమ్మ తీసెను రాగం
"చూడగలేనిటు వంటి సరాగం
దోషం కాదా ముమ్మాటికి యిది
బుజ్జి బిడ్డడిని చావగొట్టుటది!"



కుటుంబ కలహం పెచ్చరిల్లగ
కొడుకూ పెరిగెను విచ్చల విడిగ.
వింతగ యీ కథ తోచు చున్నదా?
కానీ కంటిని వింటిని నేను
ఒక్కొక్కప్పుడు పిల్లల్లోను —
యీ బాపతు ఎలుగులు అగుపడు కాదా!








А. Барто
МЕДВЕЖОНОК-НЕВЕЖА
На языке телугу

Barto A.
THE BEAR-CUB WITH BAD MANNERS
In Telugu

సోవియట్ యూనియన్‌లో ముద్రింపబడింది





"రాదుగ" ప్రచురణాలయం·మాస్కో

ISBN 5-05-002040-9